

2 లో..

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 17 మే 2026 పేజీలు : 14




### విద్యార్థులు చదువుతో పాటు చేతివృత్తుల

## పట్ల అభిరుచి పెంపొందించుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ మే 16(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

విద్యార్థులు చదువుతో పాటు, కలలు, చేతివృత్తుల పట్ల అభిరుచి పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చెప్పారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల ను పురస్కరించుకొని శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్, క్రాఫ్ట్ ,కల్చర్ పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన...మిగతా 2లో




## పుస్తకాల వెలుగులో జ్ఞానోత్సవం

### పోచంపల్లిలో పుస్తక ప్రదర్శన

**భూదాన్ పోచంపల్లి, మే 16 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ గ్రంథాలయం భూదాన్ పోచంపల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోచంపల్లి మండల ఎంఈఓ ప్రభాకర్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని పఠన అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షల మెటీరియల్, పుస్తకాలు, పత్రికలు, డిజిటల్ వనరులు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ హెడ్‌మాస్టర్ శ్రీ కృష్ణయ్య, ఉపాధ్యాయులు బ్రహ్మాచార్య, సోమిరెడ్డి, మురహరి, కుమార్, గ్రంథాలయ సిబ్బంది కావ్య, శోభతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్రోల్ ధరల పెంపుపై ఎంసీపీఐయు నిరసన



మిర్యాలగూడ,మే 16, ( ప్రజాజ్యోతి ): ఎంసీపీఐయు నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం మిర్యాలగూడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగాఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ ఐదు రాష్టాలలో ఎన్నికలు ముగిసిన తరువాత కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిందన్నారు. లీటర్ పెట్రోల్, డీజిల్ పై మూడు రూపాయలు పైగా పెంచుతు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోనాయకులు ఇమ్మానుయేల్, రవీందర్, ప్రేమ్ కుమార్, శివ నాయక్ పాల్గొన్నారు.

### ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను సాధ్యమైనంత

## త్వరగా పూర్తి చేయాలి

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్

2



## డెంగ్యూ వ్యాధి నివారణ పై అవగాహన..

**నూతనకల్ ..మే 16 (ప్రజా జ్యోతి):**

జాతీయ డెంగ్యూ నివారణ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించి ప్రజలకు డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పిహెచ్ఎన్ దయమని మాట్లాడుతూ సమాజంతో మమేకమై డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం అనే నినాదంతో ముందుకు సాగుతూ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఎడిస్ ఈజిప్టై



(టైగర్) అనే దోమ మన ఇంటి పరిసరాలలో చిన్న చిన్న పాత్రలలో స్థావరం ఏర్పాటు చేసుకొని పగటిపూట కుట్టడం ద్వారా ఈ డెంగ్యూ వ్యాధి వస్తుందని తెలిపారు కార్యక్రమంలో హెచ్ ఎస్ చిన్ని ,ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గా కౌశిక్ యాదవ్ పదవీ బాధ్యతలు

**సంస్థాన్ నారాయణపురం,**

మే 16, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ గా చరణ్ కౌశిక్ యాదవ్ శనివారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర

నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ ఆయన చాంబర్లో కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించారు. ఐలయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

మర్రిగూడ, మే 16(ప్రజాజ్యోతి)

:మర్రిగూడ మండల కేంద్రంలోని 2వ వార్డుడ3వ వార్డులోని ఎస్సి కాలనీలో కొన్ని ఏళ్లుగా మురుగు కాల్వలు సరిగ్గా లేకపోవడం వల్ల ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు, వర్షాల సమయంలో వరద నీరు రోడ్లపై పారడంతో తీవ్ర అపరిశుభ్రత నెలకొందని కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్న సమస్యని గుర్తించిన మర్రిగూడ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ మొదట విడతలో భాగంగా నూతన భూగర్భ మురుగు నీటి కాలువను ముత్యాలమ్మ గుడి నుండి రైతు వేదిక వరకు పూర్తి చేయించడం జరిగింది.దీంతో కాలనీ ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులకు ఇప్పుడు డ్రైనేజీ వ్యవస్థ శాశ్వత పరిష్కారం చూపడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.మునుముందు మర్రిగూడ గ్రామ పంచాయతీలో ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థను తీసివేస్తూ గ్రామ పంచాయతి పరిధి లో మొత్తం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ తెచ్చే విధంగా కృషి చేస్తానని చెప్పడం జరిగింది. వార్డ్ సభ్యులు ,కాలనీ వాసులు పాల్గొని సర్పంచ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

# బండి భగీరథ్ నీ వెంటనే అరెస్ట్ చేయాలి

నాంపల్లి,మే 16 ,(ప్రజా జ్యోతి):



బండి భగీరథ్ ఒక మైనర్ బాలికను లైంగిక దాడి, వేదింపులు, మోసం చేసిన కేసులో పోక్సో కింద కేసు నమోదు చేసిన విషయం అందరికీ తెలిసిన విషయమే... తెలంగాణ పోలీసులు ఇప్పటి వరకు నిందితుడిని అరెస్ట్ చేయకపోవడం విచారకరమైన విషయం .తెలంగాణ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా లేక డబ్బు,అధికారం ఉన్న వారి కోసం గుర్కాగా పనిచేస్తుందో అర్థం అవ్వడం లేదు. కేసు నమోదు చేసి చోద్యం చూస్తున్నారని నాంపల్లి మండల బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి కోన్ రెడ్డి ఏడుకొండలు ప్రభుత్వాన్ని, పోలీస్ వ్యవస్థను తప్పు పడుతూ, పరారీలో ఉన్న బండి భగీరథ్ నీ వెంటనే అరెస్ట్ చేసి మైనర్ బాలికకు న్యాయం చేయాలి అని అన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకై కమిటీ... హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారులు...

నూతనకల్ ..మే 16 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకై ప్రత్యేక కమిటీని వేయడం హర్షణీయమని మండల ఉద్యమకారులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తూ అమరవీరులైన కుటుంబాలకు, ఎన్నో కష్ట నష్టాలు భరించి ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లి వచ్చినా సరే తెలంగాణ కోసం తమ ఉద్యమాన్ని కొనసాగించిన వేలాదిమంది ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వడానికి ఈ నిర్ణయం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు సముచిత న్యాయం, గౌరవం, సంక్షేమం అందుతుందనే పూర్తి నమ్మకం తమకు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారులలో కట్ట మల్లారెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, గడ్డం యాదగిరి, మద్దెల సురేందర్, భీమిడి మాధవరెడ్డి, సాబాది అశోక్, ఉదయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు చేతివృత్తుల పట్ల అభిరుచి పెంపొందించుకోవాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)



ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, విద్యకు సంబంధించి అనేక పథకాలను తీసుకు వస్తున్నదని, విద్యార్థులకు యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, డైట్ చార్జీలు, మెనూను పెంచడం జరిగిందని, అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు





కామన్ మేనూను తీసుకురావచ్చి విద్యార్థుల పౌష్టికాహారాన్ని పెంపొందించేందుకు దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ఇటీవల ప్రభుత్వం కొత్త పథకాలను ప్రకటించిందని, వచ్చే విద్యా సంవత్సరం జూన్ లో ప్రారంభమైన తర్వాత పాఠశాల విద్యార్థులకు అల్పాహారాన్ని అందించనున్నట్లు ప్రకటించిందని చెప్పారు. అంతేకాక ప్రతి నియోజకవర్గంలో ఒకే చోట 2500 మంది విద్యార్థులు చదువుకునే విధంగా 200 కోట్ల రూపాయలు వెచ్చించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, ఈ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు చదువుకోవచ్చని, చదువుతో పాటు, క్రీడలు, ఇతర అన్ని రకాల నైపుణ్యాలు అభివృద్ధి పరుచుకునేందుకు ఈ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లులకు పట్టుదల ఎక్కువగా ఉంటుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులను పాఠశాలలకు తీసుకువెళ్లే ముందు తల్లిదండ్రులతో పాటు, పిల్లలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే పాఠశాల యాజమాన్యాలు స్కూల్ జోన్లను ఏర్పాటు చేసి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రాష్ట్రప్రభుత్వం రోడ్డు భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, చిన్నప్పటి నుండే రోడ్డు భద్రత పై పిల్లలకు అలవాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నల్గొండ జిల్లాలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా జిల్లాకు సంబంధించిన విద్యార్థులు వివిధ రకాల హోదాలలో ఉండటం గమనించాలని, ఈ గొప్పతనం తల్లులకు దక్కుతుందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి, ఎంఈవోలు, ఉపాధ్యాయులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్**



నల్గొండ మే 16(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్వోలతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఈఆర్వోలు, అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్ క్వార్టర్ తహసిల్దార్ లతో ఇదే విషయంపై సమీక్షించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా బి ఎల్ ఓ లు లేని చోట తక్షణమే బిఎల్ఓ లను నియమించాలని, ఎక్కడైనా సూపర్వైజర్లు లేనట్లయితే తమ దృష్టి తీసుకురావాలన్నారు. సర్ షెడ్యూల్ మొదలయ్యేలోగా ఓటరు మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, తప్పనిసరిగామినిట్స్ రికార్డ్ చేయాలని ఆదేశించారు. సాదా బైనామా ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. భూ భారతి దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సర్ కు సంబంధించిన షెడ్యూల్ విడుదలైనందున షెడ్యూల్ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. దీనికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ముఖ్యులు, ప్రముఖ ఓటర్ల మ్యాపింగ్ ను. మరోసారి తనిఖీ చేసుకోవాలని, ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ధికారులు, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్ క్వార్టర్ తహసిల్దారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# బోరు గుంతలో పడిన మనవడు... కాపాడబోయి తాత మృతి

## పోలీసులు రెస్క్యూ చేసినా దక్కని ప్రాణం

## పరిస్థితిని పర్యవేక్షించిన డి.ఎస్.పి, తహసిల్దార్,సిఐలు





**మిర్యాలగూడ, మే 16,( ప్రజాజ్యోతి ):**

వేసవి సెలవులకు సరదాగా గడిపేందుకు అమ్మమ్మ తాతయ్యల ఇంటికి వచ్చిన చిన్నారు లలో... మనవడు ప్రమాదవశాత్తు బోరు బావి గుంతలో పడి పోవటంతో, చిన్నారిని కాపాడే ప్రయత్నంలో తాత బోరు గుంతలో ఇరుక్కొని మృత్యువాత పడిన విషాధకర సంఘటన మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి శివారులో శనివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు యాద్గార్ పల్లి ఉపసర్పంచ్ కుంటు నాగమ్మ, కుంటు వెంకన్న (53) దంపతుల కుమార్తె నారమ్మ గూడెం లో ఉంటుంది. వారి పిల్లలైన 7ఏళ్ల నాగనబోయిన లోహిత, 4ఏళ్ల అభిలాష్ లు వేసవి సెలవులకు అమ్మమ్మ తాతయ్య ఇంటికి వచ్చారు. శనివారం





సరదాగా వారిని వ్యవసాయ భూమి వద్దకు తీసుకుపోయిన వెంకన్న వేరే పనులు నిమగ్నమై ఉండగా పిల్లలు ఆడుకుంటూ బోరుబావి వద్దకు వెళ్ళారు. పక్కనే వృధాగా ఉన్న బోరు గుంత లో అభిలాష్ ప్రమాదవశాత్తుపడిపోయాడు. గమనించిన చిన్నారి లోహిత గట్టిగా కేకలు వేయడంతో పరుగున వచ్చిన తాత వెంకన్న అతని కాపాడే ప్రయత్నంలో బోరు గుంతలోకి వంగి ఇరుక్కుపోయి, కిందికి జారాడు. తమ్ముడు,తాతా బోరుబావిలో జారిపోవడంతో చిన్నారి లోహిత గట్టిగా కేకలు వేయగా చుట్టుపక్కల వ్యవసాయ భూముల్లో పనిచేస్తున్న వ్యక్తులు అక్కడికి చేరుకొని వెంటనే రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన పోలీసులు అగ్నిమాపక శాఖ, రెవిన్యూ అధికారులు, 108 సిబ్బంది తో ఘటన స్థలానికి చేరుకొని వారిని రక్షించేందుకు రెస్క్యూ ఆపరేషన్ మొదలుపెట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, రూరల్ సిఐ పి. నాగదుర్గప్రసాద్, తహసిల్దార్ పి శ్రీనివాస్ లు అధికారులకు సిబ్బందికి నిరంతరం సూచనలిస్తూ రెస్క్యూ చేపట్టారు. ఎట్టకేలకు గంటల పాటు శ్రమించి ఇరువురిని బయటకి తీసుకురాగలిగారు. తలక్రిందులుగా పడిపోవటంతో అప్పటికే ఊపిరి ఆడక వెంకన్న అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో మెరుగైన చికిత్స అందించేందుకు హుటాహుటిన ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు. చిన్నారికి ప్రాణాపాయం తప్పినప్పటికీ చికిత్స అందజేస్తున్నారు. ఈ ఘటనతో యాద్గార్ పల్లి లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. బంధువుల ఆక్రందనలు మిన్నంటాయి. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ నాగ దుర్గ ప్రసాద్ తెలిపారు.

**వృధాగా ఉన్న బోరు బావులను పూడ్చివేయండి :- డిఎస్పీ, తహసీల్దార్**

ప్రమాదాలకు కారణం అవుతున్న నిరుపయోగమైన బోరుబావులను పూడ్చివేయాలని మిర్యాలగూడ డిఎస్పీకే రాజశేఖర్ రాజు, తహసిల్దార్ పి. శ్రీనివాసులు కోరారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే బోరు బావుల్లో పడి చిన్నారులు మృతి చెందిన అనేక సంఘటనలు వెలుగు చూశాయని, పెద్ద ప్రమాదాలు కలిగిస్తాయని అప్రమత్తంగా ఉండాలని కోరారు. శనివారం ప్రమాదానికి కారణమైన బోరు గుంతను మట్టి తో పూడ్చివేయించారు.

**ప్రశంసనీయం 108 ఈఎన్టీ యాదగిరి కృషి :-**

బోర్ గుంతలో పడిన తాత,మనవళ్ళలను రెస్క్యూ చేసి రక్షించడంలో 108 సిబ్బంది ఈ ఎన్ టి యాదగిరి కృషి అభినందనీయమని అధికారులు,గ్రామస్తులు వెల్లడించారు. బోరు గుంతలోకి ఆక్సిజన్ పంపి వారికి ధైర్యం కలిపిస్తూ, అందరూ అతన్ని ప్రశంసించారు.




# గ్రామ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థ సహకారం



**ఆలేరు మే 16 (ప్రజా జ్యోతి)**

గ్రామ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్వీటు క్రాసు సంస్థ టీం లీడర్ సాత్విక అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఆబిద్ నగర్ గ్రామానికి 15 సోలార్ లైట్లు పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ కొత్తగా ఏర్పడ్డాది కాబట్టి స్వచ్ఛంద సంస్థ ఎల్లప్పుడూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయిని అమరావతి రామచంద్రారెడ్డి, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉమేష్, నాయకులు నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 50 కిలోల బియ్యం అందజేత



**ఆలేరు మే 16 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బీసీ కాలనీలో పంతం యాదగిరి ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ శనివారం పరామర్శించి 50 కిలో బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నీరజ సిద్దులు, వెంకట్ రెడ్డి, ఎర్ర శ్రీను, వసపరి సాగర్ ,దేవి భాస్కర్, భీమేష్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలలను తగ్గించాలి

**ఆలేరు మే 16 ప్రజా జ్యోతి**

పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సిపిఐ నిరసన ధర్నా నిర్వహిస్తూ అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిత్యవసర వస్తువులైనటువంటి ధరలను పెంచుతూ పేద మధ్యతరగతి కుటుంబాల పైన పెనుబారాన్ని మోపుతూ కేంద్ర ప్రభుత్వం పెంచినటువంటి పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ పైన ధరలను పెంచుతూ ప్రజాసంపదను పెట్టుబడుదారుల లాభాలుగా మార్చుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుదారులకు కొమ్ము కాస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి శ్రీనివాసరాజు, సహాయ కార్యదర్శి ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు కందుల మధు, ఆటో యూనియన్ మండల నాయకులు స్వామి జహంగీర్ పాల్గొన్నారు.



# మిర్యాలగూడలో ట్రాఫిక్ సమస్యల నియంత్రణే ధ్యేయంగా....!

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ స్పెషల్ డ్రైవ్

### క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి అవగాహన

**మిర్యాలగూడ, మే 16,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి, ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడమే లక్ష్యంగా మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ) రంగంలోకి దిగారు. శనివారం మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు, సిబ్బంది తో కలిసి ఆయన పట్టణంలోని ప్రధాన రహదారులపై స్వయంగా పర్యటించి, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.?రహదారుల విస్తరణ, పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ మళ్లింపులపై అధికారులకు క్షేత్రస్థాయిలోనే పలు కీలక సూచనలు చేశారు.పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్







పట్టణంలోని స్థానిక వ్యాపారస్తులు, దుకాణదారులతో మాట్లాడి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.రహదారులకు ఇరువైపులా, ఫుట్‌పాత్ లపై కస్టమర్ల వాహనాలు నిలపకుండా చూడాల్సిన బాధ్యత వ్యాపారస్తులదేనని స్పష్టం చేశారు. వాహన దారులు తమ వాహనా లను కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలోనే ఉంచేలా చర్యలు తీసుకోవాలనిసూచించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు పార్కింగ్ చేస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.సాగర్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రల్ డివైడర్ పనులను ఎమ్మెల్యే దగ్గరుండి పరిశీలించారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులనుఆదేశించారు. వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రజల సౌకర్యార్థం రహదారిపై అత్యంత అవసరమైన ప్రాంతాలలోశాస్త్రీయంగా యూటర్న్ లు ఏర్పాటు చేస్తామని ఈసందర్భంగా ఆయన ప్రకటించారు.? ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని అందంగా, ట్రాఫిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, వ్యాపార సముదాయాల నిర్వాహకులు పూర్తి స్థాయిలోసహకరించాలని పిలుపునిచ్చారు. ఈ డ్రైవ్‌లో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్,మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, స్థానిక సీఐ, ఎస్సైలు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సోయలేని ముఖ్యమంత్రి పాలన

**ఆలేరు మే 15 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్రంలో వడ్ల కొనుగోలు చేయకుండా సోయలేకుండా ఉండే ముఖ్యమంత్రి ఎవరు అంటే అది రేవంత్ రెడ్డి అని ఆర్ ఎల్ డి రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ఏర్పాటు చేసిన కమిటీకి కేశవరావును చైర్మన్గా నియమించడం హాస్య స్పదమని అన్నారు. కేశవరావు దివాంగత వయసు రాజశేఖర్ రెడ్డి అనుచరుడుగా ఉండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా ఉన్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆయన కుమార్తెకు మేయర్ పదవి ఇవ్వడమే పెద్ద తప్పిదామైతే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా కమిషన్ చైర్పర్సన్ గా నియమించడం కూడా అంతే అభ్యంతరకరమని పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులు అమరవీరుల కుటుంబాలు ఇంకా పరామర్శ కోసం ఎదురుచూస్తున్న సమయంలో ముఖ్యమంత్రి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం తీవ్రంగా ఖండించదగ్గ విషయం అన్నారు. జూన్ 27న వరంగల్లోని కేటిఐఎస్ కళాశాలలో రాష్ట్రాల్లోకి దళ్ ఆధ్వర్యంలో రోజ్గార్ స్కిల్, అండ్ లోన్ మేళా నిర్వహిస్తున్నామని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర యువజన అధ్యక్షులు రాజకుమార్ రెడ్డి మాట్లాడుతూ అదేరోజు లక్ష్యం కోసం లక్ష సైన్యం పేరుతో రిటైర్డ్ ఆర్మీ అధికారుల ఆధ్వర్యంలో లక్ష మంది యువత నియామక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గౌడ బీరప్ప మాట్లాడుతూ అవినీతి రహిత సమాజ నిర్మాణం మరియు ఆరోగ్యకరమైన రాజకీయాలలో యువత భాగస్వామ్యం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విక్రమ్ శర్మ తదితరులు పాల్గొన్నారు



# బహుజన రాజ్యాధికారం సిపియుఎస్ఐ తోనే సాధ్యం

## మారోజు వీరన్న 27వ వర్ధంతి సభలో కామ్రేడ్ దైద వెంకన్న వ్యాఖ్యలు

**తుంగతుర్తి, మే 16,(ప్రజా జ్యోతి):**

బహుజన రాజ్యాధికారం సిపియుఎస్ఐ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ దైద వెంకన్న అన్నారు. శనివారం మండల పరిధిలోని కర్విరాల కొత్తగూడెంలో కామ్రేడ్ మారోజు వీరన్న 27వ వర్ధంతి సభను కామ్రేడ్ దైద వెంకన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి, భుక్తి, విముక్తి, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కామ్రేడ్ దైద వెంకన్న మాట్లాడుతూ... దళిత బహుజనులకు నిజమైన రాజ్యాధికారం సిపియుఎస్ఐ ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. కామ్రేడ్ మారోజు వీరన్న సిద్ధాంతీకరించిన కుల-వర్గ జమిలి పోరాటాల ద్వారానే సబ్బండ కులాలకు సమాన హక్కులు సాధ్యమవుతాయని అన్నారు. సబ్ బండ కులాలకు సమాన అధికారం దక్కాలంటే కామ్రేడ్ మహారాజు వీరన్న సిద్ధాంతీకరించిన కులవర్గ జమిలి పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. బావ సారూప్యత కలిగిన ఐదు అంశాలతో పునాదిగా కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేసిన తెలంగాణ రక్షణ సమితి పార్టీతో కలిసి సిపియూఎస్ఐ పార్టీ పనిచేయబోతుందనీ తెలిపారు. సిపియు ఎస్ఐ పార్టీని గానీ నాయకులను గాని కార్యకర్తలను గాని విమర్శించే హక్కు సంబంధం లేని పార్టీ ద్రోహులకు, పార్టీని వదిలి వెళ్ళిపోయిన వ్యక్తులకు, నైతిక హక్కు లేదని రాష్ట్ర నాయకులు సుంచు దేవన్న హెచ్చరించారు. దళిత బహుజన రాజ్యాధికార సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ డా. గుడిపల్లి రవి మాట్లాడుతూ...ప్రతి కుల వాడను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ప్రకటించాలని, కుల ప్రాతిపదికన నియోజకవర్గాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆడజన రాజ్యాధికార సమాఖ్య నాయకురాలు సల్వాది జ్యోతమ్మ తెలంగాణకు మహిళ ముఖ్యమంత్రి కావాలని కోరారు. సభలో మారోజు వీరన్న కుటుంబ సభ్యులు,వీరన్న సహచరి చైతన్య,కూతురు దిశ, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కామ్రేడ్ మల్లేష్, భారత్ కిషన్ నాయక్, కామ్రేడ్ మిద్దె రాములు, లక్ష్మణ్, రాజన్న, పిట్టల రాజమౌళి,వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, కొత్తగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క విద్యార్థిని...ఎనిమిది మంది పరీక్షా సిబ్బంది..!



**నాంపల్లి,మే,16(ప్రజా జ్యోతి):**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో శనివారం మధ్యాహ్నం వింత సంఘటన చోటు చేసుకుంది. ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలలో భాగంగా శనివారం మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం జంతుశాస్త్రం పరీక్షకు ఒకే విద్యార్థిని హాజరు కావాల్సి ఉంది. సాధారణంగా పరీక్ష మధ్యాహ్నం 2: 30 గంటలకు మొదలవ్వాల్సి ఉండగా, 2:10 గంటల వరకు విద్యార్థిని రాకపోవడంతో ఎదురుచూసిన సిబ్బంది ఫోన్ ఆమెను పరీక్షకు రప్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2:15 నిమిషాలకు విద్యార్థిని పరీక్షా కేంద్రానికి చేరుకోవడంతో అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఆ విద్యార్థిని కోసం పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ శవ్వ శ్రీనివాస్, డిపార్ట్మెంటల్ అధికారి తండు స్వామి, ఇన్విజిలేటర్ ముత్యం వెంకన్న, పోలీసు, ఏఎన్ఎం, రికార్డు అసిస్టెంట్, అటెండర్, వాటర్ బాయ్ తో కలిపి మొత్తం ఎనిమిది మంది సిబ్బంది విధులు నిర్వహించడం గమనార్హం..

# స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ పరీక్షలో స్టేట్ 4వ ర్యాంక్...వెంపటి గ్రామానికి కీర్తినీ తెచ్చిన ఆద్య




**తుంగతుర్తి, మే 16,(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ 4వ తరగతి ప్రవేశ పరీక్షలో మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన జాజు గళ్ళ శ్రీనివాస్ కుమార్తె ఆద్య రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించి హకీంపేట క్రీడా పాఠశాలకు ఎంపికై గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో చదువుకుంటున్న ఆద్య, చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించింది. వేలాది మంది విద్యార్థులు పోటీ పడిన పరీక్షలో రాష్ట్రంలోనే టాప్-4లో నిలవడంతో ఉపాధ్యాయులు,గ్రామస్థులు, బంధువులు, హర్షం వ్యక్తం చేస్తూ చిన్నారిని అభినందించారు.




# బాలికా విద్యా పరిరక్షణ ధ్యేయంగా కృషి చేస్తాం ..! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## కస్తూర్బా విద్యాలయాల ప్రహరీ గోడల నిర్మాణానికి శంకుస్థాపన

**మిర్యాలగూడ, మే 16,( ప్రజాజ్యోతి ):**





బాలిక విద్యా పరిరక్షణ కోసం నిర్విరామంగా కృషి చేస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం అవంతిపురం, దామరచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో ప్రహరీ గోడల నిర్మాణానికి ఎమ్మెల్సీ కె శంకర్ నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఆడబిడ్డల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నాయన్నారు. విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విద్యాలయాలకు ప్రహరీ గోడలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ప్రహరీ గోడల నిర్మాణంతో బయట నుంచి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆడపిల్లలకు రక్షణగా ఉండటమే కాకుండా, ప్రశాంతమైన వాతావరణం లో ఏకాగ్రతతో చదువుకునేందుకు విద్యార్థినిలకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బంటు రేణుక సిరి, వల్దాసు సుజాత సురేష్, మాజీ సర్పంచ్ బంటు కిరణ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,ఎం ఇ ఓ లు ధర్మానాయక్,సైదా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు, కాకునూరి బసవయ్య గౌడ్, పడిగపాటి పెద్ద కోటిరెడ్డి, ఎస్ వో కవిత, తదితరులు పాల్గొన్నారు.

# మాసుకుంట గ్రామ గ్రామ శివారులో జరిగిన ఆక్సిడెంట్లో మహిళ మృతి

**భువనగిరి,రూరల్ మే 16**

(ప్రజాజ్యోతి)తేదీ,16.05.2026 రోజున మోటకొండూర్ మండలం ఆరేగూడెం,గ్రామానికి కి చెందిన బరిగెల భాను ప్రసాద్ ఫిర్యాదు మేరకు,తేదీ 16.05.2026 న తన తండ్రి బరిగెల,నర్సింహులు తండ్రి బిక్షపతి, వయస్సు: 51 సం. లు మరియు తన తల్లి బరిగెల,నవనీత భర్త నర్సింహులు, వయస్సు:46 సం.లు భువనగిరి పట్టణం లో తమ,స్వంత పని నిమిత్తం వారి యొక్క బైక్ బేయరింగ్ నెంబర్ టీ ఎస్,05జుదీ2922 మీద,వెళ్తుండగా,మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో భువనగిరి మండలం మాసు కుంట,గ్రామ పరిధి లోని క్రాకర్స్,షాప్ వద్దకు రాగా,అదే సమయంలో రాయిగిరి నుంచి భువనగిరి పట్టణం వైపు వెళ్తున్న టిప్పర్ బేయరింగ్ నెంబర్ టీజీ 08డబ్ల్యూ,1467 డ్రైవరు,తన టిప్పర్ ను అతి వేగంగా,అజాగ్రత్తగా వచ్చి తన తల్లితండ్రులు ప్రయాణిస్తున్న బైక్ ను వెనుక నుంచి ఢీకొట్టగా,బైక్ మీద ఉన్న ఇద్దరు,కింద పడిపోగా, వెనుక కూర్చున్న తన తల్లి తలకు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మరణించిందని,తన తండ్రికి చేతులకు,కుడి భుజానికి, కుడి పక్కటేముకులకు మరియు,శరీర ఇతర భాగాలకు గాయాలు అయినాయని,టిప్పర్ డ్రైవరు పేరు తెలుసుకోగా తుమ్మల రామచందర్ తండ్రి నర్సయ్య, నివాసం,వడపర్తి అని, తెలిసినదని ఫిర్యాదు ఇవ్వగా,పై ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ హెచ్ ఓ అనిల్ కుమార్,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నా మని తెలిపినారు.



# మునుగోడు లో బిజెపి జెండా ఎగరడం ఖాయం

**బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్**

**రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం**

**సంస్థాన్ నారాయణపురం,**

మే 16, (ప్రజాజ్యోతి) : రానున్న ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఓ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చుమ్మ గూడెం గ్రామానికి చెందిన జక్కలి రాజు యాదవ్ ను బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా అధిష్టానం రెండోసారి నియమించింది. ఈ సందర్భంగా జక్కలి రాజు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నదని దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న అన్ని ఎన్నికల్లోను ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి అధికారంలోకి వస్తున్నదని వివరించారు. తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం బిజెపి పార్టీ అహర్నిశలు కృషి చేస్తున్నది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓబీసీ సెల్ పటిష్టం చేస్తారని వివరి ంచారు. పార్టీ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తా అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో బిజెపి పార్టీని పటిష్టం చేసి అధికారంలోకి రావడానికి కృషి చేస్తామని రాజు యాదవ్ స్పష్టం చేశారు. తనకు రెండోసారి ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్, ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్, డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నియామకం పట్ల హర్షం

## తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్

చిట్యాల మే 16(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర కమిటీతో పాటు ఉమ్మడి జిల్లా స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేయాలి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమరవీర కుటుంబాలకు, ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం ఉంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రత్యేక కమిటీని నియమించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కూనూరు సంజయ్ దాసు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల కుటుంబాలు, అలాగే ఎన్నో కష్టనష్టాలు



భరించి ఉద్యమంలో పాల్గొన్న వేలాది మంది ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వడానికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని ఆయన పేర్కొన్నారు. అయితే రాష్ట్ర స్థాయి కమిటీతో పాటు, ప్రతి ఉమ్మడి జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. స్థానిక స్థాయిలో కమిటీలు ఉంటే నిజమైన ఉద్యమకారులను గుర్తించడం సులభమవుతుందని, అర్హులైన వారందరికీ న్యాయం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు సముచిత గౌరవం, గుర్తింపు, సంక్షేమం అందుతుందనే పూర్తి నమ్మకం తమకు ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఉద్యమకారుడికి ప్రభుత్వ పరంగా సరైన గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం తరపున శ్రీ కూనూరు సంజయ్ దాసు గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యుత్ సర్క్యూట్ తో గడ్డిమోపులు దగ్ధం

### ప్రభుత్వం ఆదుకోవాలి రైతు రామకృష్ణ




**ఆలేరు మే 16 ప్రజా జ్యోతి**

11 కెవి విద్యుత్ సర్క్యూట్ కావడంతో 400 గడ్డిమోపులు దగ్నమయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన రైతు గంగరాజు రామకృష్ణ బాయి దగ్గర సాయంత్రం సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో 400 గడ్డిమోపులు దగ్ధమయ్యాయి. సుమారు 40000 నష్టం జరిగింది. రైతులు వెంటనే ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ ఎస్సై అబ్దుల్ రహీం సిబ్బంది వలిగొండ శ్రీకాంత్ నేతృత్వంలో మంటలు ఆరిపారు. అనంతరం రైతు రామకృష్ణ కన్నీరు మున్నేరు కావడంతో గ్రామ సర్పంచ్ జనగాం సుధా శ్రీపాల్ రెడ్డి ఉప సర్పంచ్ గాజుల దశరథ మాజీ వైస్ ఎంపీపీ కిష్టయ్య ధైర్యం చెప్పారు. వారి వెంబడి లైన్మెన్ గంగరాజు రామచంద్రయ్య, కుమార్, మధు శ్రీనివాస్ రాజు తదితరులు ఉన్నారు.

# "మా గ్రామంలో ఎకో టౌన్ వద్దు"

## దేశముఖి గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం

**భూదాన్ పోచంపల్లి, మే 16 (ప్రజాజ్యోతి)**

మండలంలోని దేశముఖి గ్రామంలో శనివారం సర్పంచ్ దుర్గం జంగయ్య ఆధ్వర్యంలో అత్యవసర గ్రామసభ నిర్వహించారు. బాండరావిరాల శివారులోని 265 సర్వే నంబర్ల పరిధిలో గల 494 ఎకరాల మైనింగ్ భూమిని "ఎకో టౌన్" పేరిట డంపింగ్ యార్డ్‌గా ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. గ్రామసభలో పాల్గొన్న ప్రజలంతా ఏకగ్రీవంగా తీర్మానం



చేస్తూ, గ్రామ పరిసరాల్లో ఎకో టౌన్ ఏర్పాటు చేయొద్దని నినాదాలు చేశారు. గ్రామ భూములు, పర్యావరణం, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగే విధంగా ఎలాంటి ప్రాజెక్టులను అనుమతించబోమని గ్రామస్తులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఉపసర్పంచ్ నూకల అశోక్ యాదవ్, వార్డు సభ్యులు దుర్గం మాధురి చంద్రశేఖర్, దుర్గం లింగస్వామి, చింతపట్ల నరేందర్, దుర్గం మంగా దేవేందర్, పోతుల శ్యామ్, ఉప్పునూతల సునీత వెంకటేష్, ఘనమోనిక్ కుమార్ యాదవ్, జక్కలి మహేశ్వరి, శంకర్ యాదవ్, ఇరుగు రాములు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ మోడల్ స్కూల్లో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

## -మర్రిగూడ మోడల్ ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం

మర్రిగూడ, మే 16(ప్రజాజ్యోతి):2026--27 విద్యా సంవత్సరానికి మర్రిగూడ మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైనట్లు మర్రిగూడ మోడల్ ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
కళాశాలలో క్రింది గ్రూపులకు అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయి:
ఎంపీసీ, బైపీసీ,సీఈసీ,ఏసిఈ అడ్మిషన్ ప్రక్రియ 13-05-2026 తేదీ నుండి ప్రారంభమై 25-05-2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్ వెబ్‌సైట్‌ను ష్ట్రజూం:ౕ/స్త్రఎర్.వశ్రీఖఅస్త్రుఋఖ.స్త్రశీజ.ఱఅ/స్త్రఎం సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
అలాగే విద్యార్థులకు సీట్ల కేటాయింపు మెరిట్ మార్కులు,రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా జరుగుతుందని తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.



# పంతంగి టోల్‌ప్లాజా వద్ద డ్రగ్స్ ముఠా గుట్టురట్టు!

- రూ.2.18 కోట్ల విలువైన 437 కిలోల గంజాయి స్వాధీనం
- నకిలీ నంబర్ ప్లేట్‌తో ఉత్తరప్రదేశ్‌కు తరలింపు యత్నం
- ఇద్దరు అరెస్ట్.. మరో ఇద్దరి కోసం గాలింపు

చౌటుప్పల్,మే 16 (ప్రజా జ్యోతి ): రాచకొండ నారకోటిక్స్ పోలీస్ (ఆర్ఎన్‌పీఎస్) బృందం, చౌటుప్పల్ పోలీస్ సంయుక్తంగా శనివారం పంతంగి టోల్‌ప్లాజా వద్ద నిర్వహించిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. పోలీసుల కథనం ప్రకారం.. మత్తుపదార్థాల రవాణాపై వచ్చిన సమాచారంతో టోల్‌ప్లాజా వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఋ07+వీ 4617 నంబర్ గల మహీంద్రా వాహనాన్ని అడ్డుకుని తనిఖీ చేయగా, వాహనంలోని నలుగురిలో ఇద్దరు పరారయ్యారు. మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వాహనానికి నకిలీ నంబర్ ప్లేట్ అమర్చినట్లు పోలీసులు గుర్తించారు. వాహనాన్ని సోదా చేయగా 437 కిలోల గంజాయి లభ్యమైంది. ఇందులో 5 కిలోల చొప్పున 83 ప్యాకెట్లు, 2 కిలోల చొప్పున 8 ప్యాకెట్లు ఉన్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.2,18,75,000 ఉంటుందని



వెల్లడించారు. అరెస్ట్ అయినా నిందుతులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మీరట్ జిల్లా లిషాడి గ్రామానికి చెందిన సలీమ్ (34), అమన్ (22)గా గుర్తించారు. రాజమండ్రి ప్రాంతంలో రాకేష్ అనే వ్యక్తి వద్ద నుంచి గంజాయిని సేకరించి ఉత్తరప్రదేశ్‌కు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. పరారీలో ఉన్న అమీరుద్దీన్, ఫిరోజ్ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



# అల్లందేవి చెరువు గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలి

## మండల వైద్యాధికారికి సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ వినతి



**సంస్థాన్ నారాయణపురం,**

మే 16, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం అల్లం దేవి చెరువు గ్రామ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ కోరారు. శనివారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రవినా కు వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజల కోసం పల్లె దవాఖాన వైద్యుడిని నియమించాలని, కనీసం వారానికి రెండు సార్లు అయినా డాక్టర్ సిబ్బంది వచ్చి ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. గ్రామ ప్రజలకు వైద్యం అందుబాటులో లేదని మండల కేంద్రానికి రావడానికి దూర భారం అవుతుందన్నారు. దీనితో ప్రజలు చౌటుప్పలకు వెళ్లి ప్రైవేటు ఆస్పత్రులలో వైద్య సేవలు పొందుతున్నారని, దీనితో ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. అందించిన వైద్యాధికారి గ్రామ ప్రజలకు వైద్య సౌకర్యం అందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# దేవాలయ భూమి కౌలుకు బహిరంగ వేలం

**నాంపల్లి,మే,16(ప్రజా జ్యోతి)**

:మండల కేంద్రంలోని శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి గుడికి చెందిన వ్యవసాయ భూమి విస్తీర్ణం 9 ఎకరాల 13 గుంటలు కలదు. ఇట్టి భూమిని బహిరంగ వేలం ద్వారా కౌలుకు ఇచ్చుటకు 20 మే , బుధవారం నాంపల్లిలో దేవాలయ ప్రాంగణం నందు దేవదాయశాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించబడునని దేవాలయ కార్యనిర్వహణ అధికారి జయరామయ్య వెల్లడించారు. బహిరంగ వేళలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, శాంతిభద్రతలు దృశ్య పోలీసు వ్యవస్థ, ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరనైనది.



# ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలి

## 10 రోజులలో కొనుగోలు కేంద్రాలనుండి ధాన్యం పూర్తిగా తరలించాలి

## అదనంగా 50 లారీలు అందుబాటులో ఉంచాలి

## సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్. బి. చంద్రశేఖర్ ఆదేశం





**మిర్యాలగూడ,మే 16,(ప్రజాజ్యోతి):**

ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని 10 రోజుల్లో కొనుగోలు కేంద్రాల నుండి పూర్తిగా ధాన్యాన్ని మిల్లులకు చేర్చాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ తో కలిసి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పౌర సరఫరాల అధికారులు,రైస్ మిల్ యాజమానులతో ధాన్యం ఆన్ లోడింగ్ పై సమీక్షించారు.



జిల్లాలో ఇప్పటివరకు 6 లక్షల 76 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశముందని చెప్పారు. ఈ నేపథ్యంలో మిల్లర్లు జాప్యం చేయకుండా ధాన్యాన్ని అన్లోడింగ్ చేయాలని ఆదేశించారు. హమాలీల కొరత లేకుండా చూడాలని, అవసరమైతే సుదూర ప్రాంతాల నుంచి హమాలీలను తీసుకురావాలని సూచించారు. ప్రతిరోజూ కనీసం 400 లారీల ధాన్యాన్ని మిల్లులలో దించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల ప్రయోజనాల కై అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామని, ఖాళీ అయిన ఐకేపీ కేంద్రాల హమాలీలను కూడా అన్లోడింగ్ పనులకు వినియోగించుకోవాలని సూచించారు. ధాన్యం అన్లోడింగ్ అయిన వెంటనే ట్రక్ షీట్లను తీసుకెళ్లాలని తెలిపారు. రైస్ మిల్లులు, లారీ ట్యాగింగ్ సమస్యలు ఉంటే అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మిర్యాలగూడ లారీ అసోసియేషన్ అదనంగా 50 లారీలను అందుబాటులో ఉంచాలని, ధాన్యం తరలింపు పూర్తయ్యే వరకు సహకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చింది. లారీలు, హమాలీల కొరత లేకుండా ధాన్యం రవాణా, అన్లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులకు సూచించారు. లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. మిల్లర్లు ప్రభుత్వం ధాన్యం సేకరణలో ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. మిగిలిన ధాన్యాన్ని 10 రోజుల్లో పూర్తిగా లిఫ్టింగ్ చేయాలని తెలిపారు. మిల్లులకు ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం వెంటనే పరిష్కరిస్తుందని, రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ శాఖలు, మిల్లర్లు, లారీ యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి వెంకటేష్, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, పౌర సరఫరాల డిఎం రాంపత్తి నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్, మిల్లర్లు గౌరు శ్రీనివాస్, బాబి, గందే రాము, నవీన్,శ్రీరామ్, రైస్ మిల్స్ యజమానులు, అధికారులు హాజరయ్యారు.

# మర్రిగూడ జెడ్పీహెచ్ఎస్‌లో ఉత్సాహంగా సాగుతున్న వేసవి క్యాంపు

**మర్రిగూడ, మే 16 (ప్రజాజ్యోతి ):**

మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. ఈ నెల 11వ తేదీన ప్రారంభమైన ఈ సమ్మర్ క్యాంపు మే 25వ తేదీ వరకు మొత్తం 15 రోజుల పాటు కొనసాగుతుందని మండల విద్యాధికారి శారద తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు తమ ప్రతిభను వెలికితీసుకోని, కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు ఈ శిబిరం ఎంతో దోహదపడుతోందని ఆమె పేర్కొన్నారు.

శిబిరంలో భాగంగా విద్యార్థులకు కళలు మరియు చేతిపనులు, కథలు చదవడం, క్రీడలు మరియు ఆటలు, సైన్స్ ప్రయోగాలు,



కంప్యూటర్ నైపుణ్యాలు, నృత్యం మరియు సంగీతం, యోగా మరియు శ్రేయస్సు, క్విజ్ మరియు ఆటలపై శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శారదతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడ ప్రధానోపాధ్యాయులు రూప్ సింగ్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, శ్రీహరి, చంద్రయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చండూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

## మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



**చండూరు మే 16( ప్రజా జ్యోతి)**

చండూరు రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం నాడు ఆయన మున్సిపాలిటీ పాలకవర్గం మరియు మున్సిపల్ కమిషనర్ మల్లేశంతో కలిసి శనివారం నాడు 10 అంశాలతో కూడుకున్న " మన ప్రాంతం-మన బాధ్యత" అనే బ్రోచర్లను మున్సిపాలిటీ కార్యాలయం నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మన ఇంటి నుండి ప్రారంభమైన చిన్నచిన్న అడుగులు చండూరు మున్సిపాలిటీకి పెద్ద మార్పు అవుతుందని అన్నారు. ప్రజలందరూ బాధ్యతతో మెలగాలని, చండూరు పరిశుభ్రత మరియు అభివృద్ధికై 10 అంశాలను ఈ బ్రోచర్లో వివరించామని, ఇందులో చెప్పిన విధంగా చండూరు అభివృద్ధికై మున్సిపాలిటీలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు. మెయిన్ రోడ్డు మీద ఫ్లెక్సీలు ఉండకూడదని, రోడ్డుకిరువైపులా డ్రైనేజీకి బయటి భాగాల్లోనే ఫ్లెక్సీలుపెట్టాలని తెలిపారు. మెయిన్ రోడ్లపై చెత్తను పోయరాదని, చెత్తబుట్టలను వాడి మున్సిపాలిటీ చెత్తను సేకరించే వాహనాలు వచ్చినప్పుడు వేయాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో పందులు ఉండకుండా చర్యలు ప్రారంభమయ్యాయని, పెంపకం దారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చామని తెలిపారు. మెయిన్ రోడ్లపై వ్యాపారం నిర్వహించే తోపుడు బండ్లు డ్రైనేజీ బయట భాగంలో పెట్టుకోవాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వృధాగా ఎక్కడైనా నీరు పోతే మున్సిపాలిటీకి తెలియపరచాలని తెలిపారు. ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరగకుండా ప్లాట్ల యజమానులు చూసుకోవాలన్నారు. ప్లాస్టిక్ ను వాడకుండా కాగితము మరియు బట్ట సంచులను వాడాలని తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న గృహములకు అనుమతిని తీసుకోవాలని, ఇంటి పన్ను చెల్లించాలని, దుకాణం దారులు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలన్నారు. ప్రజలను చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. వీటితోపాటు ప్రజలు సెల్ ఫోన్ లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, డ్రగ్స్ ఎవరైనా వాడుతున్నారని తెలిసే తెలిస్తే పోలీసులకు తెలపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని పైన తెలుపబడిన అన్ని అంశాలతో ఉన్న బ్రోచర్లను విడుదల చేసి ప్రజలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. వీటన్నింటిని చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం విజయవంతం చేయుటకు కంకణ బద్ధులై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే పరిశుభ్రతలో భాగంగా చండూరులోని అన్ని డ్రైనేజీల్లో ప్రతినెలా బ్లీచింగ్ చల్లిస్తున్నామని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నామని, ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయిస్తున్నామని, మున్సిపాలిటీలోని అన్ని కాలనీలలో మంచినీటిని అందిస్తున్నామని, త్వరలోనే సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, మున్సిపాలిటీని అభివృద్ధిలో పయనింపజేస్తూ, ప్రజల మనలను పొందుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కమిషనర్ మల్లేశం, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, బుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, మొగుదాల వెంకన్న, షరీఫ్, సాయిరాం, అరవింద్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

# మర్రిగూడలో జాతీయ డెంగ్యూ దినోత్సవం

**-పరిసరాల పరిశుభ్రతతోనే డెంగ్యూ నిర్మూలన**

**-వైద్య సిబ్బందితో సమీక్ష, డెంగ్యూ నివారణ ప్రతిజ్ఞ**

**-జిల్లా వైద్యాధికారి డా. పుట్ల శ్రీనివాస్**

మర్రిగూడ, మే 16 (ప్రజాజ్యోతి):జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు మర్రిగూడ మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రజల్లో డెంగ్యూ వ్యాధి పట్ల విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి శుక్రవారం నిర్వహించే 'ఫ్రైడే-డ్రై డే' కార్యక్రమాన్ని గ్రామాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, నిల్వ ఉన్న నీటి నిల్వలను తొలగించేలా ప్రజలను చైతన్యపరచాలని అధికారులను ఆదేశించారు.వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం

ర్యాలీ అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సూపర్వైజర్లు,క్షేత్రస్థాయి సిబ్బందితో జిల్లా వైద్యాధికారి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలు, వైద్య సేవలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం డెంగ్యూ నివారణకు సమిష్టిగా కృషి చేస్తామని సిబ్బందితో కలిసి జాతీయ డెంగ్యూ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, దేవరకొండ ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాహుల్, డాక్టర్ దీప, డాక్టర్ కృష్ణకుమారి, డాక్టర్ నగేష్‌లతో పాటు మర్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శాలిని, డాక్టర్ దీపక్, హెల్త్ సూపర్వైజర్లు, ఎం.ఎల్.హెచ్.పిలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# బర్రెలు దొంగతనం చేసిన ముగ్గురు వ్యక్తుల అరెస్ట్ రిమాండ్.

**పది బర్రెలు,ఒక దూడ,**

**మూడు సెల్ ఫోన్లు స్వాధీనం**

**రూరల్ పోలిసులను అభినదించిన డి ఎస్పీ రవీందర్**

**భువనగిరి రూరల్,మే 16**

(ప్రజాజ్యోతి)మే నెల 12 వ తేదీ నాడు బొల్లేపల్లి గ్రామానికి చెందిన గొర్ల సత్తయ్య ఒక బర్రె ను గుర్తుతెలియని దొంగలు దొంగిలించుకొని వెల్లినారనే ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తుండగా, మరుసటి రోజు అనగా 13 వ తేదీన పిన్నిశీటి భగవంత్ రెడ్డి కి చెందిన మరొక బర్రె దొంగిలించబడిందని పిర్యాదు రాగా, పై ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా, దర్యాప్తులో భాగంగా భువనగిరి రూరల్ పోలీస్ వారికి గజ్వేల్ లో దొంగలించిన బర్లను అమ్ముటకు ప్రయత్నిస్తున్నారని సమాచారం రాగా, వెంటనే భువనగిరి రూరల్ పోలీస్ యస్ ఐ, క్రైమ్ సిబ్బంది తో కలిసి గజ్వేల్ వెళ్ళి వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి వారిని విచారించారు. ఆ విచారణలో షేక్ మహబూబ్ , లేబర్, యాదాద్రి భువనగిరి జిల్లా, భోంగీర్ మండలం తాజ్‌పూర్ గ్రామం, పోతిరెడ్డి మల్లారెడ్డి,, లేబర్ పని , యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామం, . 3. ధరావత్ హట్టు, వ్యాపారం: కాటిల్, లంబాడా గ్రామం. తుర్కపల్లి మండలం. వీరిలో మహబూబ్ అనే వ్యక్తి కర్కపట్ల లోని ఒక ప్రైవేటు కంపనిలో పని చేస్తూ, అదే కంపెనీ లో పని చేస్తున్న పోతిరెడ్డి మల్లారెడ్డి తో పరిచయం పెంచుకొని, వీరిద్ధరు కలిసి బర్ల దొంగతనం చేయాలని నిర్ణయించుకొని, దొంగతనం చేసిన బర్లను వీరికి తెలిసిన నాగాయపల్లి తాండకు చెందిన బర్ల వ్యాపారి ధరావత్ హట్టు కి అమ్మాలని నిర్ణయించుకొని, ఈ విషయాన్ని హట్టు కి తెలపగా అతను సరే అని చెప్పగా, వారిద్దరూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని గ్రామాలలో సంచరిస్తూ, మొదటగా జనవరి నెలలో బీబీనగర్ మండలం గూడూరు గ్రామ శివారులో ఒక బర్రె, దూడని, రెండవసారి ఏప్రిల్ నెలలో బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ శివారులో ఒక బర్రెను, మూడవసారి అదే నెలలో బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ శివారులో ఒక బర్రెను, నాలుగోసారి అదే నెలలో బీబీనగర్ గ్రామ శివారులో ఒక బర్రెను,ఐదవసారి మే నెలలో బీబీనగర్ మండలం లోని జమీలాపేట గ్రామ శివారులో ఒక బర్రెను, ఇలా పలు దఫాలుగా బీబీనగర్ మండల,పరిధిలో మొత్తం 5 బర్రెలు, ఒక దూడను దొంగతనం చేయగా బీబీనగర్ పి యస్ లో కేసులు నమోదై నాయి. అదే విధంగా మే నెల మొదటి వారంలో వలిగొండ,మండలం లోని అర్రూరు గ్రామ శివారులో రెండు బర్రెలను, తరువాత అదే నెలలో వలిగొండ మండలం లోని టేకుల సోమారం గ్రామ శివారులో ఒక బర్రెను,ఇలా పలు దఫాలుగా వలిగొండ మండల పరిధిలో మొత్తం 3 బర్రెలు దొంగతనం చేయగా వలిగొండ పి యస్ లో కేసులు నమోదై నాయి.మే నెల 12, 13 తేదీలలో భువనగిరి రూరల్ పి యస్ పరిధి లోని బొల్లేపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో రెండు బర్రెలను దొంగతనం చేశారు. ఇలా మొత్తం పది బర్రెలు, ఒక దూడను దొంగిలించి, పై ముగ్గురు వ్యక్తులు దొంగిలించిన బర్రెలను గజ్వేల్ లో అమ్ముతుండగా మేము వారిని పట్టుబడి చేసి విచారించగా నేరం అంగీకరించారు. నేరస్తుల వద్ద నుండి పది బర్రె లు, ఒక దూడ,షేక్ మహబూబ్ వద్ద ఉన్న ఒప్పో -ఏ5 మొబైల్ ఫోన్ ,మల్లారెడ్డి వద్ద ఉన్న వివో వై19 మొబైల్ ఫోన్ ధరావత్ హట్టు వద్ద ఉన్న వివో వై21టి మొబైల్ ఫోన్ స్వాధీనం,చేసుకోని నేరస్తులను జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగిందని భువనగిరి సబ్ డివిజన్ డిఎస్పి రవీందర్ తెలిపినారు. ఈ కేసు లో కృషి చేసిన భువనగిరి రూరల్ ఎస్ ఐ కె,శివ శంకర్ రెడ్డి ని క్రైమ్,హెడ్ కానిస్టేబుల్ నారాయణరెడ్డి, కానిస్టేబుళ్ళు నరేందర్, చెన్నకేశవులు, సి డి ఆర్ ఎనాలిసిస్ కానిస్టేబుల్ హరీష్ మరియు ఇన్వెస్టిగేషన్ లో సహకరించిన స్టేషన్ రైటర్స్ హెడ్ కానిస్టేబుల్ అశోక్ రెడ్డి,కానిస్టేబుల్ లింగస్వామి ని భువనగిరి సబ్ డివిజన్ డిఎస్పి రవీందర్ భువనగిరి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏన్ చంద్రబాబు, భువనగిరి రూరల్ ఎస్ హెచ్ ఓ ఎం అనిల్ కుమార్ అభినందిచారు.



# తైవాన్ కోసం చైనాతో యుద్ధం చేయలేం: ట్రంప్

**తైవాన్**

విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యూటర్న్ తీసుకున్నారు. తైవాన్ స్వాతంత్ర్యం కోసం చైనాతో పోరాడడం కుదరదని తేల్చి చెప్పేశారు. ఇటీవల చైనా పర్యటన ముగించుకుని తిరిగి అమెరికా చేరుకున్న ట్రంప్ ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. తైవాన్‌కు చైనా కేవలం 95 కిలో మీటర్ల దూరంలో ఉందని, అమెరికా 15 వేల కి.మీ. దూరంలో ఉందని వ్యాఖ్యానించారు.'ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్ సంయమనం పాటించాలి. తైవాన్‌కు అమెరికా చాలా దూరంలో ఉంది. ఏదైనా జరిగితే మేం వేగంగా స్పందించడం కష్టమే. పైగా, చైనా చాలా శక్తిమంతమైన, పెద్ద దేశం. తైవాన్ కోసం చైనాతో యుద్ధం చేయాలనుకోవడం లేదు' అని ట్రంప్ తేల్చి చెప్పారు. అలాగే తైవాన్‌కు ఇవ్వాల్సిన 14 బిలియన్ డాలర్ల ఆయుధాల ప్యాకేజీపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ట్రంప్ తెలిపారు (ఖూ జప్త్రఅఖు ఖుఅఖుఅ అంంబవ).తైవాన్‌ను తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలని చైనా ఎప్పట్నుంచో ప్రయత్నిస్తోంది. ఆ ప్రయత్నాలను అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ట్రంప్ కూడా చైనా తీరుపై విమర్శలు గుప్పించారు. అయితే తాజా పర్యటన తర్వాత ట్రంప్ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. కాగా, అమెరికా-చైనా సంబంధాల్లో తైవాన్ అత్యంత కీలక అంశమని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తనతో అన్నారని ట్రంప్ వెల్లడించారు. 'మేము రాత్రంతా తైవాన్ గురించే మాట్లాడాం' అని తెలిపారు.

# పాక్ తీరు మారకుంటే.. చరిత్రలో కలిసిపోతుంది

**దేశ భద్రత విషయంలో భారత్ ఎలాంటి రాజీకి వెళ్లదు**

**అవసరమైతే కఠిన చర్యలు తీసుకునేందుకు భారత సైన్యం సిద్ధం**

**ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణిస్తుంది**

**అందరిపై కఠిన చర్యలు తీసుకుంటుంది**

**ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది**

**ఢిల్లీ**

ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ భారత్‌పై దాడులు కొనసాగిస్తే ప్రపంచపటంలో పాకిస్థాన్ అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరించారు. భౌగోళికంగా ఉండాలా లేక చరిత్రలో కలిసిపోవాలా అనేది పాకిస్థాన్ తేల్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. భారత్‌పై దాడులు చేసే ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం ఆపాలని ఆయన పాక్‌ను హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో భారత్ ఎలాంటి రాజీకి వెళ్లదని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకునేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని, అందరిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పునరుద్ఘాటించారు. అలాగే గతేడాది పహల్గాం దాడికి ప్రతిస్పందనగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ద్వివేది మాట్లాడారు.'పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాల ఉనికిని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రపంచానికి తెలియజేశాం. ఉగ్ర స్థావరాలకు సంబంధించిన ఆధారాలు అందజేశాం (రాజూవతీఫ్‌అశీఅ ాఅఅసశీశీతీ). పాకిస్థాన్ ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలి. ఆపరేషన్ సిందూర్ రెండో వెర్షన్ మరింత తీవ్ర స్థాయిలో ఉంటుంది. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ పౌరుల రక్షణ, శ్రేయస్సు విషయంలో రాజీ పడదు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తుంది' అని ద్వివేది తేల్చి చెప్పారు.

# తెలంగాణలో జూన్ 25 నుంచి సర్ ప్రారంభం: సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్,**

దేశ వ్యాప్తంగా సర్ ప్రక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ ప్రక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వో(దీూా)లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్‌వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేర్చుతారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జూలై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని.. 1987 - 2004 మధ్య పుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు. 2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు.2002లో రాష్ట్రంలో చేశారని సీఈవో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలన్నదే ఎస్ఐఆర్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 3.45 కోట్ల ఓటర్లు, 35 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. పొలిటికల్ పార్టీలకు కూడా సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్ విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్లు మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుందర్శన్ రెడ్డి వెల్లడించారు.

# కేటుగాళ్లతో జాగ్రత్త.. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ నేపథ్యంలో సజ్జనార్ హెచ్చరిక

**హైదరాబాద్:**

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా మే 22న సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్ జరుగనుంది. ఉప్పల్ వేదికగా జరిగే చివరి మ్యాచ్ కావడంతో ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు అభిమానులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపిస్తున్నారు. దీన్ని సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకొనే అవకాశం ఉందని సిపి సజ్జనార్ ఫ్యాన్స్‌ని హెచ్చరించారు. సోషల్‌మీడియా వేదికగా ఐపిఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ప్రకటనలు దర్శనమిస్తాయని సజ్జనార్ తెలిపారు.

# మోటకొండూరు ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ లైన్మెన్

**మోటకొండూరు ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ లైన్ మెన్**

**ఆలేరు మే 16 ప్రజా జ్యోతి:**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని గిరిబోయినగూడెం ఆవాసా గ్రామం మేడికుంటపల్లిలో టీజీఎస్పీడీసీఎల్కి చెందిన అసిస్టెంట్ లైన్మెన్ పప్పుల రమేష్ ఓ రైతు ఇంటి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు శనివారం చిక్కాడు. వ్యసాయ బోర్లకు విద్యుత్ సరఫరా కల్పించేందుకు విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసి ట్రన్స్ఫార్మర్ అమర్చేందుకు ఫిర్యాదుదారుని నుంచి రూ.35వేలు డిమాండ్ చేశారు. ఆ డబ్బులు స్వీకరిస్తుండగా నల్లగొండ రేంజ్ ఏసీబీ డీఎసిపి జగదీశ్ ఆధ్వర్యంలో అధికారులు నేరుగా పట్టుకున్నారు. నిందితుడి నుంచి రూ.35వేలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతడిని అరెస్టు చేశారు. హైదరాబాద్ లోని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరచనున్నట్లు తెలిపారు.

# టిప్పర్ ఢీకొని మహిళ దుర్మరణం

**ఆలేరు మే 16 ప్రజా జ్యోతి**

టిప్పర్ ఢీకొని మహిళ దుర్మరణం చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మాస్కుంట వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన బరిగే నరసింహ అతని భార్య నవనీత సొంత గ్రామానికి ద్విచక్ర వాహనం మీద వస్తున్న క్రమంలో ఎదురుంగా వస్తున్న టిప్పర్ లారీ బైకును బలంగా ఢీకొట్టడంతో దానిపై ప్రయాణిస్తున్న నవనీత అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదంలో గాయపడిన భర్తను స్థానికులు బోనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

